**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది: 09 ఏప్రిల్, 2021.**

**గౌ॥ ఎలక్షన్ కమీషనర్ గారికి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్,
అమరావతి.

సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావులు రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపిన లేఖలను ప్రచురణార్థం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

**విషయం : గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై విచారించి రీపోలింగ్‌కు ఆదేశించాలని, అక్రమాలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ...**

**ఆర్యా,**

గుంటూరు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామం (పోలింగ్ బూత్ నెంబర్ 52), ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడు (పోలింగ్ బూత్ నెంబర్ 49), సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామాల (పోలింగ్ బూత్ నెంబర్ 22)లో అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా వ్యవహరించినవారిపై చర్యలు తీసుకొని, రీపోలింగ్ జరిపించాలని కోరుతున్నాము.

ప్రకాశం జిల్లా పామూరు మండలం, పామూరు 4వ ప్రాదేశిక నియోజకవర్గం అభ్యర్థిగా సిపిఐ(యం) తరపున షేక్ అల్లాభక్షు పోటీ చేశారు. రిటర్నింగ్ అధికారి స్క్రూటినీ అనంతరం ఫారం 9 విడుదల చేశారు. దానిలో మా పార్టీ అభ్యర్థి పేరు 1వ నంబరులో ఉన్నది. కానీ ఎన్నికల రోజు మా పార్టీ అభ్యర్థి పేరు 2వ నంబరుగా ఉన్నది. దీనిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

విప్లవాభివందనములతో...

**(వై.వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**నోట్ :**

**(1) మా పార్టీ పశ్చిమ జిల్లా కార్యదర్శి ఎన్నికల అధికారికి మెయిల్ ద్వారా పంపిన కాపీని జతచేస్తున్నాము.**

**(2) ప్రకాశం జిల్లా పామూరు ఎంపిటిసి అభ్యర్థి షేక్ అల్లాభక్షు రిటర్నింగ్ అధికారికి వ్రాతపూర్వకంగా అందించిన ఫిర్యాదు కాపీని జతచేస్తున్నాము.**

తేది : 08. 04.2021

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారికి

**విషయం: (1) గుంటూరు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామంలోని 52వ పోలింగ్ బూత్ లో జరిగిన ఎన్నికకు రీపోలింగ్ జరుపుట గురించి,**

**(2) ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడు గ్రామంలో బ్యాలెట్ పేపర్ తనకు ఇవ్వకుండా వైసీపీ నాయకులకు ఇచ్చినందుకు ప్రశ్నించి, పోలీసులకు ఫిర్యాదు ఫిర్యాదు చేసిన అలమోతు సుధారాణి భర్త ఆలమోతు సుందరయ్య పై కులం పేరుతో దూషిస్తు, దాడి చేసిన గ్రామ సర్పంచ్, అతని అనుచరుల పై చర్యలు తీసుకోనుట గురించి,**

**(3) సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామంలో సిపిఎం పోలింగ్ ఏజెంట్ మొక్కపాటి గంగాధర్ ను బూత్ నుండి బయటకు లాగి వేసిన ఘటన పై చర్య తీసుకోనుట గురించి...**

**మేడం,**

1.గుంటూరు జిల్లా క్రోసూరు మండల జెడ్పిటిసి స్థానానికి సిపిఎంఅభ్యర్థిగా శ్రీమతి షేక్ సుఫియా బేగం పోటీ చేసి ఉన్నారు. ఈరోజు జరిగిన పోలింగ్ లో మండలంలోని ఉయ్యందన గ్రామంలోని 52వ పోలింగ్ బూత్ లో వైసిపి నాయకులు ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకున్నా 6 వాహనాల్లో వచ్చి ప్రిసైడింగ్ ఆఫీసర్ వద్ద ఉన్న బ్యాలెట్ పేపర్లు లాక్కొని, బ్యాలెట్ పేపర్ పై వేలిముద్రలు వేసి, ఫ్యాన్ గుర్తు పై స్వస్తిక్ ముద్ర వేసి రిగ్గింగ్ పాల్పడటం జరిగింది. ముందుగాబ్యాలెట్ పేపర్లు ఇవ్వను అన్నా ప్రిసైడింగ్ ఆఫీసర్ చెంపపై కొట్టడం జరిగింది. కాని ఆఫీసర్ పోలీసు వారికి ఫిర్యాదు చేయడానికి కూడా భయపడి నా పరిస్థితి. తర్వాత పోలీసులు వచ్చినప్పటికీ ఫిర్యాదు చేయమని అడగకుండా ఇంతవరకు జరిగింది ఆపేద్దాం ఇక నుంచి ఓటు వేసే వాళ్ళకి అవకాశం ఇద్దామని సర్దుబాటు చేసి ముద్రలు వేసిన బ్యాలెట్ పత్రాలను బ్యాలెట్ బాక్సులో వేయించడం జరిగింది.

కావున వెంటనే ఈ 52వ బూత్‌కు రీపోలింగ్ జరపాలని కోరుతున్నాము. అదేవిధంగా మండలంలోని ఆవులవారి పాలెం, పెరికపాడు, పీసపాడు, గ్రామాల్లో కూడా ఏకపక్షంగా అధికార పార్టీ వాళ్లు ప్రజలతో సంబంధం లేకుండా ఓట్లను వేసుకోవడం జరిగింది.

2. సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండల జెడ్పిటిసికి సిపిఎం అభ్యర్థిగా శ్రీమతి గుంటుపల్లి రజని పోటీ చేసి ఉన్నారు. ఈ మండలంలోని లంకెల కూరపాడు గ్రామంలో సుధారాణి అనే ఓటరు 49వ పోలింగ్ బూతులో కి ఓటు వేయడానికి వెళ్లగా ప్రిసైడింగ్ ఆఫీసరు సిరా గుర్తు పెట్టి బ్యాలెట్ పేపర్ పై సంతకం పెట్టించి ఆ బ్యాలెట్ పేపరు సుధారాణికి ఇవ్వకుండా వైసిపి నాయకుడికి ఇవ్వడం జరిగింది. ఈ ఘటనపై సుధారాణి ఆమె భర్త సుందరయ్య లు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారి సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం సుధారాణి ఆమె భర్త సుందరయ్యలు ఇంటికి వెళ్ళుచుండగా గ్రామ సర్పంచ్ మోర్తల వెంకట్ రెడ్డి పిలుస్తున్నారని అతని అనుచరులచే పిలుచుకు వెళ్లి కులం పేరుతో మాల నా కొడుకువి నీవు ఓటు వేయాలా అని తిడుతూ కొట్టడం జరిగింది. ఈ బూత్‌లో ప్రజలు ఓటు వేయకుండా అధికార పార్టీ నాయకులే ఓట్లు వేసుకోవడం జరిగింది. పోలింగ్ సిబ్బంది, పోలీసు వారు సహకరించారు సుందరయ్య పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

3. సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో సిపిఎం ఎంపిటిసి అభ్యర్థిగా శ్రీమతి జమండ్లమూడి వెంకాయమ్మ పోటీ చేసి ఉన్నారు ఆ గ్రామంలోని 27వ పోలింగ్ బూత్ లో ఉన్నటువంటి సిపిఎం పోలింగ్ ఏజెంట్ మొక్కపాటి గంగాధర్ రావుని అధికార పార్టీ నాయకులు చొక్కా పట్టుకుని బయటికి పడ నెట్టివేయడం జరిగింది. ఈ ఘటనపై చర్య తీసుకోవాలని కోరుతున్నాం.

కావున పై ఘటనలపై వెంటనే చర్యలుతీసుకొని న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు

గద్దె చలమయ్య

కార్యదర్శి సిపిఎం (పశ్చిమ) గుంటూరు జిల్లా కమిటీ

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

## పామూరు మండల కమిటీ

సుందరయ్య భవన్, యన్.బి.ఐ. రోడ్డు, పామూరు-523108
సెల్ : 9490300393


Date : 08-04-2021

మహారాజశ్రీ గౌరవనీయులైన **శ్రీయుత పామూరు మండల పరిషత్ ఎన్నికల అధికారి (ఆర్.ఓ.) గారికి** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)- సి.పి.యం. పామూరు మండలం, పామూరు 4వ ప్రాదేశికంలో పోటీచేయుచున్న అభ్యర్ధి **షేక్ అల్లాభక్షు** రాసుకున్న వినతి పత్రము.

**విషయము :- బ్యాలెట్ నమూనాలో గుర్తులు తారుమారు అయినందున సరిచేసి ఎన్నికలు చట్టబద్ధంగా నిర్వహించాలని కోరుట గురించి.**

ఆర్యా!

ప్రస్తుతం జరుగుతున్న జెడ్.పి.టి.సి., యం.పి.టి.సి. ఎన్నికల గురించి ప్రకాశం జిల్లా, పామూరు మండలం, పామూరు పట్టణ 4వ ప్రాదేశికం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)- సి.పి.యం. తరుపున పోటీచేయుచున్న అభ్యర్ధిగా సుత్తి కొడవలి నక్షత్రంగుర్తుపై పోటీచేయుచున్నాను.

పామూరు మండల పరిషత్ ఎన్నికల అధికారి (ఆర్.ఓ) గారైన తమరు అభ్యర్థుల సమావేశం ఏర్పాటు చేసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మొదటి గుర్తుగా ఫ్యాన్ గుర్తు రెండవ గుర్తుగా వచ్చినట్లు నమూనాను తెలియపరిచి ఉన్నారు. దాని ప్రకారం మేము బ్యాలెట్ నమూనాను ముద్రించి ప్రచారం నిర్వహించాము. అలాగే మా ప్రత్యర్ధి పార్టీ వారు కూడా 2వ గుర్తుగా ముద్రించి ప్రచారం చేసియున్నారు. పోలింగ్ తే. 08-04-2021 నాడు నా తరుపున ఏజెంట్లు బూత్‌లోనికి వెళ్ళి బ్యాలెట్లను పరిశీలించగా మొదట ఉండాల్సిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు రెండవదిగానూ, రెండవ గుర్తు మొదటిది గానూ తప్పుగా ముద్రించబడినది. ఈ ఎన్నిక చట్టవిరుద్ధమని పోలింగును నిలుపుదల చేసి తప్పును సరిదిద్ది ఎన్నికలు నిర్వహించాలని విన్నవించుకుంటున్నాము.

కావున ఎన్నికల అధికారి గా తమరు చట్టవిరుద్ధంగా జరుగుతున్న ఎన్నికలను రద్దు పరిచి, జరిగిన తప్పును సవరించి చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, తమరిని విన్నవించుకొనుచున్నాను.

ఇట్లు
తమ విధేయుడు
పామూరు 4వ ప్రాదేశిక అభ్యర్ధి

SK Allah Bagosh

సెల్ నెం. 9177691001

కాపీ టు :-

1. శ్రీయుత జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారికి,
2. శ్రీయుత ఎన్నికల ప్రత్యేకాధికారి, ఒంగోలు వారికి,
3. శ్రీయుత రాష్ట్ర ఎన్నికల కమీషనర్, అమరావతి వారికి,
4. శ్రీయుత డిప్యూటి కలెక్టర్ వారికి,
5. శ్రీయుత సబ్‌కలెక్టర్, కందుకూరు వారికి,

ఫారం -IX

[ 15 వ నియమాన్ని చూడండి ]

**పోటీ చేయుచున్న అభ్యర్థుల జాబితా**

**పాముూరు** మండల ప్రజా పరిషత్ లోని **పాముూరు - 4** ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుని ఎన్నిక

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | అభ్యర్థి చిరునామా | పార్టీ అనుబంధం ఏదైనా ఉన్నట్లయితే | అభ్యర్థికి కేటాయించిన గుర్తు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | షేక్ అల్లా భకు | 6-68 , విరువూరు రోడ్ , పాముూరు | సి.పి.ఐ(యం) | సుత్తి కొడవలి నక్షత్రం |
| 2 | షేక్ అబ్దుల్లా | 6-771-2 , యన్.జి.ఓ కాలనీ , పాముూరు | వై.యస్.ఆర్.సి.పి | పంకా |

ప్రదేశం :

14/03/20..

RETURNING OFFICER
MPTC/ZPTC ELECTIONS

**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది: 08 ఏప్రిల్, 2021.**

**గౌ॥ ఎలక్షన్ కమీషనర్ గారికి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్,
అమరావతి.

సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావులు రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపిన లేఖలను ప్రచురణార్ధం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

**విషయం : అనంతపురం జిల్లా కనగానపల్లి మండలం జడ్పిటిసి స్థానంలో రీపోలింగ్ జరిపించాలని, దౌర్జన్యానికి పాల్పడిన అధికార పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయాలని కోరుతూ....**

**ఆర్యా,**

అనంతపురం జిల్లా కనగానపల్లి మండలం జడ్పిటిసి (33) ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన వారు దౌర్జన్యానికి పాల్పడుతూ, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలింగ్‌కు ఆటంకాలు కలిగిస్తున్నారు. ఇతర పార్టీలకు చెందిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఏకపక్షంగా ఓటింగ్ చేయించుకోవడానికి దౌర్జన్యం చేస్తున్నారు. కోనాపురం (పోలింగ్ బూత్ నెం.33/15, 33/17)లో మా పార్టీ తరపున ఏజెంట్లుగా ఉన్న రవి, పురుషోత్తం, శ్రీరాములను బలవంతంగా బయటికి పంపించారు. ఎల్లకుంట్ల (పోలింగ్ బూత్ నెం. 33/7, 33/8) గ్రామంలో మా పార్టీ ఏజెంట్లు వెంకటేశ్వర్లు, నర్సింహులును దాడిచేసి బయటికి పంపించారు. కనగానపల్లి (పోలింగ్ బూత్ నెం. 33/11, 33/12, 33/13, 33/14)లో సునీల్‌పై దాడి చేసి గాయపరిచారు. తూముచెర్ల (పోలింగ్ బూత్ నెం. 33/34, 33/35, 33/36) పోలింగ్ బూత్‌కు రావాల్సిన గుంతపల్లి, సీఎన్ కోట ఓటర్లను బూత్‌కి రాకుండా అడ్డుకున్నారు. మండలంలోని అన్ని బూత్‌లలో ఏకపక్షంగా అధికార పార్టీ వైఎస్సార్‌సిపికి చెందిన కార్యకర్తలు, నాయకులు ఈ దౌర్జన్యాలకు పాల్పడ్డారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకొని ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే చర్యలు తీసుకోవడం లేదు. మా పార్టీ స్థానిక ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

అందువలన తక్షణం మీరు జోక్యం చేసుకొని కనగానపల్లి మండలంలో జరిగిన ఎన్నికల అక్రమాల గురించి విచారించి తిరిగి రీపోలింగ్ జరిపించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. దౌర్జన్యానికి పాల్పడిన అధికార పార్టీ నాయకులపై కేసు నమోదు చేయించాలని కోరుతున్నాం.

విప్లవాభివందనములతో...

**(వై.వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**నోట్ : మా పార్టీ జడ్పిటిసి అభ్యర్థి బి.కదిరప్ప రిటర్నింగ్ అధికారికి వ్రాతపూర్వకంగా అందించిన ఫిర్యాదును జతచేస్తున్నాము.**

8/04/2024

గౌరవనీయులైన రిటర్నింగ్ అధికారి గారికి
కనగానపల్లి మండలం
అనంతపురం జిల్లా.

అయ్యా / సార్..

అనంతపురం జిల్లా కనగానపల్లి మండలం Z.P.T.C అభ్యర్థి బత్తల కదిరప్ప C.P.M పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేశాను. 8/04/2021 ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మండలమంతట ఉ|| 07 గంటలకు ప్రారంభమైనది. ఎన్నికల పర్యవేక్షణ కోసం నేను మండలంలోని పోలింగ్ బూతులు అన్నీ పర్యటన చేశాను. మండలంలోని దాదాపు 90% బూతులలో Y.S.R.CP పార్టీకి సంబంధించిన వారు ఏకపక్షంగా నిర్వహించుకున్నారు. ఆక్రమించుకు దౌర్జన్యానికి దిగారు. నేను ఈ సందర్భంగా జరిగిన దౌర్జన్యాలు ఆక్రమణలు మీ దృష్టికి తీసుకెళ్తున్నాను. కోనాపురం గ్రామంలో C.P.M. పార్టీ తరపున ఏజెంట్లుగా ఉన్నవారిని శ్రీ రామ, శ్రీపతి సాకెం, శ్రీరాములు ను బయటకు గెంటారు. ఈ విషయం మీకు ఫోన్ ద్వారా తెలియజేశాను. ఎలుత్లపల్లి గ్రామంలో శ్రీ వెంకటాద్రి, నరసింహులు అనే C.P.M పార్టీ ఏజెంట్లు మీద దాడి చేసి బయటకు పంపారు. మండల కేంద్రమైన కనగానపల్లిలో సునీల్ అనే ఏజెంటుని దాడిచేసి గాయపరిచారు.

PTO..

Scanned by CamScanner

మాయొక్క పోలింగ్ బూతు రావలసిన సందర్భం, చిన్నమానాయనకోట ఓటర్లను రానివ్వకుండా అడ్డుకున్నారు మాయొక్కపల్లె స్వయంగా పోలీసు అధికారి. తనతో కుమ్మక్కై లంచాలు తీసుకొని చేశారు.

పై అంశాలన్నీ పరిగణించి. అన్ని బూతుల లో జరిగిన అక్రమాలను దృష్టిలో పెట్టుకొని Z.P.T.C., M.P.T.C ఎన్నికలను రద్దుపరచి, తిరిగి ఎన్నికలు నిర్వహించవలసిందిగా మనవిచేస్తున్నాము

నమస్కారాలతో

ఇట్లు

B. Nadivappa

Z.P.T.C అభ్యర్థి

9441075251

[illegible] గ్రా

కనగానపల్లి (M)

ఇందు నకలును గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి పంపడం జరిగింది.